# వెనుకబడిన తరగతుల సంక్షేమము – వర్గీకరణ

# (Welfare of Backward Classes – About the Division)

వెనుకబడిన తరగతుల నిర్వాహక విభాగము ద్వారా మంత్రిత్వ శాఖ, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమమును, వెనుకబడిన తరగతుల వారికై ఏర్పరిచిన పథకములను నిర్దేశించిన విధానములో అమలు పరచడం ద్వారా పరిరక్షిస్తుంది. మంత్రిత్వవర్గం 1993లో ఏర్పాటైన జాతీయ వెనుకబడిన తరగతుల వారి సంఘము (National Backward Classes Commission -NCBC) తో పాటూ పనిచేస్తుంది. ఈ సంఘము (కమీషన్) మంత్రిత్వశాఖకు కులాలు, ఉప కులాలలకు, ఇతర వెనుకబడిన తరగతుల కేంద్ర జాబితాలో చేర్చవలసిన సమాన కులాలు మరియు జాతుల గురించి సలహాలను, సూచనలను ఇస్తుంది. ఆర్థికంగా వెనకబడిన తరగతుల వారికై ఒక జాతీయ సంఘం ఏర్పాటైనది. దీని ఆదేశ ప్రకారం, కమీషన్ కు అధ్యక్షుడను నియమించిన ఆరు నెలల కాలంలోపల కమీషన్ తన నివేదికను, సూచనలు, వివరణలతో సమర్పించాలి.

రాష్ట్ర ప్రభుత్వములు, లేక కేంద్ర ప్రభుత్వము ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రకటించే సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన తరగతులు గల కులాలు, జాతులు వెనుకబడిన తరగతులుగా గుర్తించబడతాయి.

1985 సంవత్సరానికి ముందు, రక్షణ మంత్రిత్వశాఖ లోని ఒక విభాగము (వెనుకబడిన తరగతుల విభాగము – Backward Classes Cell – BCC) వెనుకబడిన తరగతుల వారి వ్యవహారాలను పర్యవేక్షించేది 1985 సంవత్సరంలో సంక్షమము కొరకై ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటైనప్పుడు (25.5.1998 నుండి Ministry of Social Justice and Empowerment – సామాజిక న్యాయం మరియు అభవృద్ధి మంత్రిత్ర శాఖగా పేరు మార్చబడింది). షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీలు, ఇతర వెనుకబడిన తరగతుల (OBC) కు సంబంధించిన విషయాలు ఈ క్రొత్త మంత్రిత్వ శాఖకు బదిలీ చేయబడ్డాయి. దరిమిలా ఇంకో రెండు క్రొత్త మంత్రిత్వ శాఖలు, షెడ్యూల్డ్ తెగలు, మైనారిటీల కొరకు ఏర్పడి, ఈ రెండు వర్గాల వారి విషయాలు చూసుకుంటున్నాయి. మంత్రిత్వ శాఖ లోని వెనకబడిన తరగతుల వారి విభాగము కార్యాచరణ విధానము (Policy), ప్రణాళిక (Planning)మరియు నిర్వహణ (Implementation) ను ఇతర వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధి, సామాజిక మరియు ఆర్థిక సంక్షేమమునకై, కార్యక్రమాలను చేపట్టుట ద్వారా నిర్వహిస్తుంది. ఇతర వెనుకబడిన తరగతుల వారి సంక్షేమమునకై ఏర్పాటు చేయబడిన రెండు సంస్థల విషయాలను కూడా పర్యవేక్షిస్తుంది. వెనుకబడిన తరగతుల జాతీయ ఆర్థిక మరియు అభివృద్ధి సంస్థ (National Backward Classes Finance and Development Corporation- NBCFDC) మరియు వెనుకబడిన తరగతుల జాతీయ సంఘము (National Commission For Backward Classes – NCB**C).**